సాక్షి
శ్రీసత్యసాయి జిల్లా
సోమవారం । 15 । ఏప్రిల్ । 2024



ఈవీఎంతో కచ్చిత ఓటింగ్
వేసిన ప్రతి ఓటూ కచ్చితంగా చెల్లుబాటయ్యేలా ఎన్నికల కమిషన్ ఈవీఎంలను అందుబాటులోకి తెచ్చింది.
8లో



టమాట కిలో రూ.20
అనంతపురం కక్కలపల్లి మండీలో ఆదివారం కిలో టమాట గరిష్ట ధర రూ.20 పలికింది. కనిష్టం రూ.6, సరాసరి రూ.15 ప్రకారం క్రయ విక్రయాలు జరిగాయి.

గరిష్టం/కనిష్టం
40.4°/21.7°
జిల్లా పరిధిలో ఆదివారం పగలు, రాత్రి ఉష్ణోగ్రతలు స్థిరంగా నమోదయ్యాయి. వేసవితాపం నెలకొంది. పడమటి దిశగా గాలులు గంటకు 6 నుంచి 10 కిలో మీటర్ల వేగంతో వీచాయి.

న్యూస్‌రీల్

మహనీయుడు బీఆర్ అంబేడ్కర్

- కలెక్టరేట్‌లో ఘనంగా అంబేడ్కర్ జయంతి



అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు

పుట్టపర్తి అర్బన్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ మహనీయుడని కలెక్టర్ అరుణ్‌బాబు పేర్కొన్నారు. ఆదివారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ 133వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టి కష్టపడి చదివి భారత రాజ్యాంగాన్ని రచించగలిగారన్నారు. రిజర్వేషన్లు కల్పించి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతగానో పాటుపడ్డారన్నారు. ఆయన్ను యువత స్ఫూర్తిగా తీసుకుని ముందుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌ఓ కొండయ్య, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ సంఘాల అధికారులు శివరంగప్రసాద్, మోహన్‌రాం, నిర్మలాజ్యోతి, ఏపీఎంఐపీ పీడీ సుదర్శన్, ఉద్యానశాఖ అధికారి చంద్రశేఖర్, మైనింగ్ శాఖ అధికారి రామమోహన్, డీపీటీఓ మధుసూదన్, పట్టు పరిశ్రమ శాఖ జేడీ పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.


ప్రశాంతి నిలయానికి 'నూతన' శోభ



సంగీత కచేరీ నిర్వహిస్తున్న సైందవి ప్రకాష్ బృందం

ప్రశాంతి నిలయం: కేరళ, తమిళనాడు నూతన సంవత్సర వేడుకలతో ప్రశాంతి నిలయానికి 'నూతన' శోభ సంతరించుకుంది. ఆయా రాష్ట్రాల నుంచి తరలివచ్చిన సత్యసాయి భక్తులు రెండోరోజు ఆదివారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం సత్యసాయి మహాసమాధి చెంత కేరళ, తమిళనాడు భక్తులు సంగీత కచేరీతో వేడుకలు ప్రారంభమయ్యాయి. కేరళ రాష్ట్ర సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షుడు ముకుందన్ సత్యసాయి సేవలనుద్దేశించి ప్రసంగించారు. రిజు నారాయణ బృందం సంగీత కచేరీ నిర్వహించారు. సాయంత్రం వేడుకల్లో భాగంగా సైందవి ప్రకాష్ బృందం సంగీత కచేరీ నిర్వహించారు.

వేమన ఉత్సవాలు ప్రారంభం



వేమన సమాధికి పూజలు చేస్తున్న భక్తులు

గాండ్లపెంట: ప్రజాకవి యోగి వేమన ఉత్సవాలు ఆదివారం రాత్రి కటారుపల్లిలో వైభవంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు సాగే ఈ ఉత్సవాల్లో తొలిరోజున భక్తులు వేమన సమాధి వద్ద జొన్న ధాన్యం నైవేద్యంగా సమర్పించారు. ఉడికిన జొన్న ధాన్యం ఆలయం ఎదుట కుంభం పోసి పసుపు– కుంకుమ కలిపి అర్ధరాత్రి ఆదిశక్తి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు ప్రసాదంగా స్వీకరించారు. ఈ ప్రసాదం తీసుకోవడం వల్ల భక్తులు కోరిన కోరికలు తీరుతాయని, సంతానం లేని వారికి సంతానం కలుగుతుందని ఆలయ పీఠాధిపతి చెన్నారెడ్డి అలియాస్ చంద్రాయుడు తెలిపారు. ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు గ్రామస్తుల ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఉత్సవాల్లో రెండో రోజు సోమవారం బండ్ల మెరవణి. పానపందేరంతో పాటు ఆలయ పరిసరాల్లో మూడు చోట్ల పాటల కచేరి (ఆర్కెస్ట్రా) ఏర్పాటు చేసినట్లు పీఠాధిపతి తెలిపారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా కదిరి రూరల్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్‌ఐ కృష్ణవేణి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



గ్రామస్తుల ఆధ్వర్యంలో అన్నదానం



కొత్తచెరువులో మానవహారంగా ఏర్పడిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు



చిలమత్తూరు మండలం కోడూరులో నిరసనలో పాల్గొన్న హిందూపురం ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక



మడకశిరలో నిరసన తెలుపుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప తదితరులు

పెల్లుబుకిన ప్రజాగ్రహం

- సీఎం వైఎస్ జగన్‌పై దాడి హేయం
- జిల్లా వ్యాప్తంగా నిరసనలు
- తరలివచ్చిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు
- నల్లబ్యాడ్జీలు ధరించి అంబేడ్కర్ విగ్రహానికి వినతి
- చంద్రబాబు డౌన్ డౌన్ అంటూ నినాదాలు
- ప్రతిపక్ష కూటమి కుట్రలో భాగమే సీఎంపై హత్యాయత్నం
- జగన్‌ను రాజకీయంగా ఎదుర్కొనే సత్తా లేక దాడులు
- నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్

సాక్షి, పుట్టపర్తి

'మేమంతా సిద్ధం' బస్సుయాత్రలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన హత్యాయత్నంపై నిరసనాగ్రహం పెల్లుబుకింది. వైఎస్సార్‌సీపీ శ్రేణులతోపాటు అభిమానులు, ప్రజలు ముక్తకంఠంతో దాడిని ఖండించారు. నిందితులు, కుట్రదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా అంతటా శాంతియుతంగా నిరసన తెలిపారు. పుట్టపర్తి, కదిరి, ధర్మవరం, హిందూపురం, పెనుకొండ, మడకశిర నియోజకవర్గాల పరిధిలో వైఎస్సార్‌సీపీ అభిమానులు, కార్యకర్తలు గాంధీ చిత్రపటం, అంబేడ్కర్ విగ్రహాల వద్ద నల్ల బ్యాడ్జీలతో ఆందోళన చేశారు. వైఎస్ జగన్‌ను రాజకీయంగా ఎదుర్కొనే సత్తా లేక ప్రతిపక్ష కూటమి హత్యకు కుట్ర పన్నిందన్నారు. చంద్రబాబు డౌన్‌డౌన్.. పవన్ కల్యాణ్ డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. జగన్ ఎడమ కంటికి గాయమైన ఫొటోలు చూసి పలువురు కన్నీరు పెట్టుకున్నారు. 'ఎందుకయ్యా.. ప్రజలంటే నీకంత పిచ్చి.. ప్రజల సంక్షేమం కోసం పాటుపడిన నీపైనా దాడి..?' అంటూ సామాజిక మాధ్యమాల వేదికగా అభిమానులు సానుభూతి వ్యక్తం చేశారు.



పుట్టపర్తిలో నిరసనలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి శాంతమ్మ

ఇలాంటివి టీడీపీకి అలవాటే : కేతిరెడ్డి

రాజకీయంగా ఎదుర్కోలేక రాళ్ల దాడి చేయడం టీడీపీకి అలవాటేనని ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన ధర్మవరంలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ జగన్‌పై దాడిని తీవ్రంగా ఖండించారు. గతంలో ఎన్టీ రామారావు, అమిత్‌షా తదితర నాయకులపై రాళ్లు వేయించిన ఘనత చంద్రబాబుదే అన్నారు. ఓటమి భయంతోనే టీడీపీ దాడులకు పాల్పడుతోందని విమర్శించారు.

తగిన బుద్ధి చెబుతాం : బీఎస్ మక్బూల్

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అన్నారు. ఆదివారం ఆయన కదిరిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడారు. సీఎం జగన్‌పై దాడి హేయమన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్ష కూటమికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. నిందితులను గుర్తించి శిక్షించాలని డిమాండ్ చేశారు.

కూటమి కుట్రలో భాగమే : మంత్రి ఉషశ్రీచరణ్

టీడీపీ – బీజేపీ – జనసేన కూటమి కుట్రలో భాగమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై హత్యాయత్నమని మంత్రి ఉషశ్రీచరణ్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం సోమందేపల్లి మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఆమె విలేకరులతో మాట్లాడారు. రాజకీయంగా వైఎస్సార్‌సీపీని ఎదుర్కొనే సత్తా లేక చంద్రబాబు నేతృత్వంలోని కూటమి దాడులకు పాల్పడుతోందని ఆమె మండిపడ్డారు. ఎన్నికల్లో ప్రతిపక్ష కూటమికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు.

ప్రజాదరణ చూసి ఓర్వలేకనే : దీపిక

మేమంతా సిద్ధం బస్సు యాత్రలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వస్తోన్న ఆదరణ చూసి ఓర్వలేకనే టీడీపీ దాడులకు పాల్పడుతోందని వైఎస్సార్‌సీపీ హిందూపురం ఎమ్మెల్యే అభ్యర్థి టీఎన్ దీపిక మండిపడ్డారు. ఆదివారం హిందూపురం మండలం సంతేబిదనూరు పంచాయతీలో ఆమె మీడియాతో మాట్లాడారు. సీఎం జగన్‌పై దాడి సరికాదన్నారు. దమ్ముంటే రాజకీయంగా ఎదుర్కోవాలని సవాల్ విసిరారు.

ఓటమి భయంతోనే దాడులు : ఈరలక్కప్ప

ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే టీడీపీ దాడులకు యత్నిస్తోందని, సీఎం వైఎస్ జగన్‌పై దాడి ముమ్మాటికీ చంద్రబాబు కుట్రలో భాగమేనని వైఎస్సార్‌సీపీ మడకశిర ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప ఆరోపించారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, అభిమానులతో కలిసి ఆయన మడకశిరలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు.



రొద్దంలో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

హేయమైన చర్య

పుట్టపర్తి రూరల్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దాడి హేయమైన చర్య అని పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ హిందూపురం ఎంపీ అభ్యర్థి శాంతమ్మ ఖండించారు. ఆదివారం పుట్టపర్తిలోని ఎనుములపల్లి గణేష్ కూడలిలో వైఎస్సార్‌సీపీ శ్రేణులతో కలసి నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుద్దుకుంట, శాంతమ్మ మాట్లాడుతూ ప్రజా క్షేత్రంలో జగన్‌మోహన్‌రెడ్డిని ఎదుర్కోలేక టీడీపీ అధినేత చంద్రబాబు, పవన్ కళ్యాణ్ భౌతికదాడులకు దిగుతున్నారన్నారు. అన్ని సర్వేలూ వైఎస్సార్‌సీపీ ప్రభంజనం ఖాయమని తెలపడంతో చేసేదిలేక ప్రతిపక్ష పార్టీ నేతలు బరితెగిస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు తావులేదన్నారు. నావల్ల మేలు జరిగి ఉంటే ఓటు వేయండి అని ధైర్యంగా అడిగిన వైఎస్ జగన్‌ను ప్రజల నుంచి ఎవ్వరూ దూరం చేయలేరన్నారు. దాడి వెనుక ఎంతటి వారు ఉన్నా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

సీఎం జగన్‌తోనే గిరిజనుల అభ్యున్నతి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి



సమావేశానికి హాజరైన గిరిజనులు

- ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి

ముదిగుబ్బ: గిరిజనుల అభ్యున్నతి సీఎం వైఎస్ జగన్‌తోనే సాధ్యమైందని ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అన్నారు. ముదిగుబ్బలోని వాసవీ కల్యాణమంటపంలో ఆదివారం గిరిజనుల ఆత్మీయ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కేతిరెడ్డి... తొలుత అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆదివారం గిరిజనుల ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ఆ రోజుల్లో బడుగుల అభ్యున్నతి కోసం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ శ్రమించారని, ప్రస్తుతం అదే బాటలో సీఎం వైఎస్ జగన్ నడుస్తూ పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాతనే రాష్ట్రంలో ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనారిటీలు అన్ని రంగాల్లోనూ రాణించారన్నారు. సామాజిక న్యాయాన్ని పాటిస్తూ 50 శాతం రిజర్వేషన్లను అమలు చేసి ఉన్నతమైన పదవులను కట్టబెట్టిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. 500 జనాభా ఉన్న గిరిజన గ్రామాలను పంచాయతీలుగా మార్చి వారికే అధికారం కట్టబెట్టి సుపరిపాలన అందించారన్నారు. విద్య, వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూనే ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలుగా తీర్చిదిద్దారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం బోధనను అమలు చేసి, నిరుపేదలకు ఆంగ్ల విద్యను చేరువ చేశారన్నారు. సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ క్లినిక్‌ల ఏర్పాటుతో గాంధీజీ కలలు సాకారం చేశారన్నారు. పార్టీలకతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదేనన్నారు. గిరిజన ప్రజా సమాఖ్య వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు వడిత్యా శంకర్‌నాయక్ మాట్లాడుతూ... 3 లక్షల ఎకరాలకు పైగా భూమికి గిరిజనులకు సాగు హక్కు పట్టాలు ఇచ్చిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఔనత్యాన్ని కొనియాడారు. గిరిజన సంక్షేమానికి ప్రత్యేక నిధులు కేటాయించడమే కాక, ఉన్నతమైన పదవులు అప్పగించిన సీఎం వైఎస్ జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో గిరిజన ప్రజా సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షుడు మల్లికార్జున నాయక్, టీటీడీ బోర్డు సభ్యుడు అశ్వత్థ నాయక్, జెడ్పీటీసీ తిరుమల బాయి, ఎంపీటీసీ తిరుపాలమ్మ, వైఎస్సార్‌సీపీ సేవాదళ్ రాష్ట్ర అధికార ప్రతినిధి కేపీ కుళ్లాయప్ప నాయక్, కార్యదర్శి ఇందుకూరి నారాయణరెడ్డి, కన్వీనర్ సీపీ నారాయణరెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బడుగు రైతులకు బాసట

- 'వైఎస్సార్ సున్నా వడ్డీ' పంట రుణాల కింద రూ.156 కోట్ల లబ్ధి
- రూ.లక్ష లోపు పంట రుణాలు తీసుకున్న రైతులకు వర్తింపు
- ఐదేళ్లలో 7,61,502 మంది రైతులకు చేయూత



అనంతపురం అగ్రికల్చర్: వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసి ప్రోత్సహిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సర్కారు క్రమం తప్పకుండా రైతులకు సాయం అందిస్తూ వస్తున్నారు. అందులోనూ పేద, బడుగు, సన్న, చిన్నకారు రైతులకు మరింత బాసటగా నిలుస్తున్నారు. ఏటా ఖరీఫ్, రబీలో బ్యాంకుల ద్వారా రూ.ఒక లక్ష లోపు పంటల రుణాలు (క్రాప్‌లోన్స్) రెన్యువల్స్, కొత్త రుణాలు తీసుకున్న పేద రైతులపై వడ్డీ భారం పడకుండా రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తోంది. అందుకోసం వైఎస్సార్ సున్నావడ్డీ పంట రుణాల (ఎస్‌వీపీఆర్) పథకం అమలు చేస్తున్నారు. 2019 ఖరీఫ్ నుంచి అమలవుతున్న ఈ పథకం ద్వారా లక్షలాది మంది బడుగు రైతులకు వడ్డీ రూపంలో ప్రయోజనం కలుగుతోంది.

రూ.156 కోట్ల వడ్డీరాయితీ:

గత ఐదేళ్ల కాలంలో ఖరీఫ్, రబీకి సంబంధించి బ్యాంకుల ద్వారా రూ.ఒక లక్ష లోపు పంట రుణాలు తీసుకున్న రైతులకు క్రమం తప్పకుండా బటన్ నొక్కి నేరుగా రైతుల ఖాతాల్లోకి వడ్డీ రాయితీ జమ చేస్తున్నారు. ఏటా జిల్లా వ్యాప్తంగా ఏపీజీబీ, ఎస్‌బీఐ, కెనరా, యూబీఐ, కార్పొరేషన్, డీసీసీబీ తదితర గ్రామీణ, ప్రభుత్వ రంగ, ప్రైవేట్, సహకార బ్యాంకుల పరిధిలో పంట రుణాల కింద ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 5.80 లక్షల మంది వరకు రైతులకు రూ.10 వేల కోట్ల వరకు పంట రుణాలు మంజూరు చేస్తున్నారు. ఇలా గత ఐదేళ్ల కాలంలో అర్హత కలిగిన 7,61,502 మంది రైతులకు ఏకంగా రూ.156 కోట్లు మేర వడ్డీరాయితీని రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతాల్లోకి జమ చేసింది. అందులో అనంతపురం జిల్లా పరిధిలో 3,39,362 మంది రైతుల ఖాతాల్లోకి రూ.71 కోట్లు అందించారు. అలాగే శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలో 4,32,140 మంది రైతుల ఖాతాల్లోకి రూ.75 కోట్లు మేర వడ్డీ రాయితీ జమ చేశారు. ఇలా చిన్న సన్నకారు రైతులకు వడ్డీలేని రుణాలు అందిస్తూ ప్రోత్సహిస్తున్నారు. వడ్డీ రాయితీ ఇవ్వడం వల్ల చిన్నసన్నకారు రైతులకు చాలా వరకు వెసులుబాటు లభిస్తోందని, దీని వల్ల సకాలంలో రెన్యువల్స్ చేసుకుంటున్నందున ప్రభుత్వం తరఫున వారికి అందాల్సిన ఇతరత్రా ప్రయోజనాలు దక్కుతున్నట్లు వ్యవసాయశాఖ రెండు జిల్లాల అధికారులు తెలిపారు.

క్లుప్తంగా

బడుగుల ఆశాజ్యోతి అంబేడ్కర్



నివాళులర్పిస్తున్న ఎస్పీ మాధవరెడ్డి

పుట్టపర్తి టౌన్: బడుగుల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని ఎస్పీ మాధవరెడ్డి కొనియాడారు. భారత రాజ్యాంగ రూపకర్తగా దేశ ప్రజల గుండెల్లో ఆయన చిరస్థాయిగా నిలిచి పోయారన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన చిత్ర పటం ఉంచి ఎస్పీ ఘనంగా నివాళులర్పించి, మాట్లాడారు. అంబేడ్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ విష్ణు, ఏఆర్ డీఎస్పీ విజయకుమార్, ఆర్ఐ చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగానికి ఎన్ఆర్ఐల దరఖాస్తు

హిందూపురం అర్బన్: ఉద్యోగాలు, ఉపాధి కోసం విదేశాలకు వెళ్లిన వారు దేశంలో ఎన్నికలపై చాలా ఆసక్తి చూపుతున్నారు. అనంతపురంలో గెలిచేదెవరు? ధర్మవరం ఫలితం ఎటు? కదిరిలో పెత్తనం ఎవరి? హిందూపురంలో బాలయ్య ఓటమి తథ్యమా? ఇలా ప్రశ్నించుకుంటూ ఇక్కడున్న స్నేహితులు, బంధువులతో ఆరా తీస్తున్నారు. ఇక్కడి విశేషాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్, వాట్సాప్ ద్వారా తెలుసుకుంటున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే నిబంధనల మేరకు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు సిద్ధపడిన 20 మంది ఎన్ఆర్ఐలు తమ వివరాలను ఆన్లైన్ ద్వారా ఈఆర్ఓకు చేరవేసినట్లు సమాచారం. వీరిలో మడకశిరకు చెందిన ఇద్దరు, హిందూపురంలో 5, పెనుకొండలో 3, పుట్టపర్తిలో 6, ధర్మవరంలో 2, కదిరిలో ఇద్దరు మొత్తంగా 20 మంది పేర్లు నమోదు చేసుకున్నట్లు అధికారిక సమాచారం స్పష్టం చేస్తోంది.

యువకుడి దుర్మరణం



ఓం ప్రకాష్ (ఫైల్)

రాప్తాడు రూరల్: రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు దుర్మరణం పాలయ్యాడు. పోలీసులు తెలిపిన మేరకు... ఆత్మకూరు మండలం వడ్డుపల్లికి చెందిన రామాంజనేయులు అదే మండలం సనప గ్రామ జేఎల్ఎంగా పని చేస్తున్నాడు. ఇద్దరు కుమారులు సంతానం కాగా, చిన్న కుమారుడు ఓం ప్రకాష్ (21) అనంతపురంలోని రిలయన్స్ డిజిటల్ మార్ట్లో సేల్స్బాయ్గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం 6 గంటల షిఫ్ట్కు విధులకు హాజరయ్యేందుకు తెల్లవారుజాము 5.30 గంటలకు ద్విచక్ర వాహనంపై ఇంటి నుంచి బయలుదేరాడు. అనంతపురం రూరల్ పరిధిలోకి ప్రవేశించగానే ఓ ప్రైవేట్ స్కూల్ వద్ద డీజిల్ అయిపోవడంతో రోడ్డుపై నిలిచిన ట్రాక్టర్ను చీకట్లో గమనించని ఓంప్రకాష్ వెనుక నుంచి ఢీ కొని, అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు.

ఈవీఎంతో కచ్చిత ఓటింగ్

- ప్రతి ఓటూ చెల్లుబాటయ్యేలా ఏర్పాటు
- శ్రమ, కాగితం, సమయం ఆదా
- అంధుల కోసం ప్రత్యేక గుర్తులు



ఈవీఎం, వీవీపాట్ యంత్రాలు

హిందూపురం అర్బన్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈవీఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్) వినియోగం సర్వసాధారణమైంది. బ్యాలెట్ పేపర్, ఈవీఎంలలో ఓటింగ్కు ఏది మంచిదని ప్రశ్నిస్తే మేధావులు, నిపుణులు ఈవీఎంలేనని ఘంటాపథంగా చెబుతున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మే 13న జరిగే పోలింగ్ ప్రక్రియకు ఈవీఎంలను వినియోగించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ క్రమంలో ఈవీఎంల వినియోగంపై ప్రజల్లో విస్తృత చైతన్యం తెచ్చే కార్యక్రమాలు ముమ్మరం చేశారు. పోలింగ్ రోజు ఈవీఎంలను వినియోగించే అంశంపై ప్రిసైడింగ్ అధికారులకు ఇప్పటికే శిక్షణ పూర్తయింది.

42 ఏళ్లుగా ఈవీఎంల సేవలు

మొదట్లో దేశ వ్యాప్తంగా ఎన్నికలను బ్యాలెట్ పేపర్ ద్వారా నిర్వహించేవారు. బ్యాలెట్ పేపర్పై నచ్చిన అభ్యర్థి పేరుపై స్వస్తిక్ గుర్తుతో ఓటు వేసేవారు. అయితే ఓటు వేసిన తర్వాత బ్యాలెట్ పేపర్ మడవడంలో ఏ మాత్రం తేడా వచ్చిన స్వస్తిక్ ఇంక్ గుర్తు మరో అభ్యర్థి పేరుపై పడి ఆ ఓటు చెల్లకుండా పోయేది. ఈ సమస్యను అధిగమిస్తూ ప్రతి ఓటూ చెల్లుబాటయ్యేలా 1982లో తొలిసారిగా కేరళలోని పరూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఈవీఎంల వినియోగించారు. 1984లో ఈవీఎంల వినియోగంపై సుప్రీం కోర్టు అభ్యంతరాలు తెలిపింది. తిరిగి 1988 డిసెంబర్లో కేంద్ర ప్రభుత్వం సెక్షన్ 81ఎ ను ప్రజా ప్రాతినిథ్యం చట్టంలో చేర్చి సుప్రీం కోర్టు అనుమతితో 1990లో ఈవీఎంలను అందుబాటులోకి తెచ్చింది. 1998లో ప్రజామోదం లభించడంతో 1999–2004 మధ్య పలు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో ఈవీఎంల వాడకం పూర్తి స్థాయిలో మొదలైంది. 2013 నుంచి వీవీ ప్యాట్లను అందుబాటులోకి తెచ్చారు.

ప్రొసీడింగ్ అధికారి వద్ద ఓ కంట్రోల్ పాయింట్

ఈవీఎంలో రెండు యూనిట్లు ఉంటాయి. ఒకటి కంట్రోల్ యూనిట్, రెండోది బ్యాలెట్ యూనిట్. ఈ రెండింటినీ 5 మీటర్ల కేబుల్ ద్వారా అనుసంధానం చేసి ఉంటారు. ప్రొసిడింగ్ అధికారి (పీఓ) వద్ద కంట్రోల్ యూనిట్ ఉంటుంది. బ్యాలెట్ యూనిట్ ఓటరు ఓటు వేయడానికి వీలుగా నిర్దేశించిన ప్రదేశంలో ఉంటుంది. ఈవీఎంల వినియోగం వచ్చిన తర్వాత ఒక ఓటరు ఒక ఓటు వేడయానికి మాత్రమే వీలవుతోంది. ఓటు వేసిన వెంటనే కంట్రోల్ యూనిట్లోని బ్యాలెట్ బటన్ లాక్ అవుతుంది. ఒకేసారి 16 మంది అభ్యర్థుల పేర్లు, గుర్తులు ఉంటాయి. నోటాతో కలిపి గరిష్ఠంగా 384 మంది అభ్యర్థులున్నా ఈవీఎంల ద్వారా ఎన్నికలు నిర్వహించేలా సాంకేతికతను అభివృద్ధి చేశారు.

అంధుల కోసం ప్రత్యేకం

గతంలో అంధులు ఓటు హక్కు వినియోగించుకునే విషయంలో మోసపోయేవారు. ఈవీఎంలు అందుబాటులోకి వచ్చిన తర్వాత ఈ మోసాలకు చెక్ పడింది. బ్యాలెట్ యూనిట్లో అంధుల కోసం ప్రత్యేకంగా బ్రెయిలీ లిపితో కూడిన గుర్తులు ఉంటాయి. ఓటు వేసే నీలి రంగు బటన్ పక్కనే బ్రెయిలీ లిపితో సంఖ్య ఉంటుంది. చేతి వేళ్లతో తడిమి తాము ఓటు వేయాలనుకున్న అభ్యర్థి వరుస నంబర్ను వారు గుర్తించగలుగుతారు. తద్వారా తమ ఓటును ఎవరి సాయం లేకుండానే వారు సొంతంగా వేసుకునే అవకాశం ఉంది.

వీవీప్యాట్లు అందుబాటులోకి

ఈవీఎంలపై నమ్మకాన్ని కలిగించేందుకు వీవీప్యాట్లను ఎన్నికల కమిషన్ అందుబాటులోకి తీసుకువచ్చింది. 2017 నుంచి వీటిని వినియోగిస్తున్నారు. ఓటరు తాను ఓటు వేసిన వ్యక్తికే ఓటు పడిందా? లేదా? అనేది తెలుసుకునేందుకు వీవీప్యాట్లు ఉపయోగపడతాయి. ఈవీఎంలోని బ్యాలెట్ యూనిట్పై ఓటరు తనకు నచ్చిన అభ్యర్థి గుర్తుకు ఎదురుగా ఉన్న నీలి రంగు బటన్ నొక్కగానే ఎరుపు రంగు లైట్ మెరుస్తోంది. ఎంపిక చేసుకున్న అభ్యర్థి సీరియల్ నంబర్, పేరు, గుర్తు చూపించే పేపర్ స్లిప్ వీవీప్యాట్ విండో ద్వారా సుమారు ఏడు సెకండ్ల పాటు కనిపించి డ్రాప్ బాక్సులో పడగానే కొద్దీ సేపు బీప్ అనే శబ్దం వస్తుంది. దీంతో ఓటు నమోదైందని తెలుసుకోవచ్చు.

నిర్ధారించుకున్న తరువాతే.. పోలింగ్

పోలింగ్ ప్రారంభానికి ముందు కంట్రోల్ యూనిట్లో రిజల్ట్ బటన్ నొక్కి ఇప్పటికే దాచిన ఓట్లేవి నమోదు కాలేదని ప్రిసైడింగ్ అధికారి హాజరైన పోలింగ్ ఏజంట్లకు ప్రదర్శిస్తారు.వివి ప్యాట్ డ్రాప్ బాక్స్ తెరిచి ఖాళీగా ఉందని చూస్తారు. వారి సమక్షంలో కనీసం 50 ఓట్లతో మాక్ పోల్ నిర్వహిస్తారు.ఆ తరువాత ఆ ఫలితాన్ని క్లియర్ చేసి అసలు పోల్ ప్రారంభించే ముందు పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో కంట్రోల్ యూనిట్ వీవీ ప్యాట్కు సీల్ వేస్తారు.

ఓట్ల లెక్కింపులో సమయం ఆదా

ఈవీఎంల వినియోగం ద్వారా ఓట్ల లెక్కింపులో పూర్తిగా సమయం ఆదా అవుతోంది. ఓట్ల లెక్కింపు రోజున అభ్యర్థులు వారి ప్రతినిధులు రిటర్నింగ్ అధికారి, ఎన్నికల సంఘం పరిశీలకుల సమక్షంలో ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూములు తెరుస్తారు. అభ్యర్థులు, కౌటింగ్ ఏజంట్ల సమక్షంలో ఓట్ల లెక్కింపు చేపడతారు. లెక్కింపు పూర్తయిన తర్వాత వీవీప్యాట్ స్లిప్లను బయటకు తీసి అభ్యర్థులు వారి ప్రతినిధుల సమక్షంలో నల్లటి కవర్లో భద్ర పరుస్తారు.

వడదెబ్బతో గొర్రెల కాపరి మృతి



మృతుడు గోవిందప్ప

మడకశిర రూరల్: వడదెబ్బ సోకి ఓ గొర్రెల కాపరి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన మేరకు... మడకశిర మండలం గోవిందాపురం పంచాయతీ దిగువ గొల్లహట్టికి చెందిన గోవిందప్ప (60) గొర్రెల పోషణతో జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం యథావిధిగా గొర్రెలను మేపునకు గ్రామ శివారులోని కొండల్లోకి తోలుకెళ్లాడు. సాయంత్రం ఐదు గంటలకు గొర్రెలు మాత్రమే ఇంటికి చేరుకున్నాయి. గోవిందప్ప ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు ఆందోళనకు గురయ్యారు. స్థానికుల సాయంతో కొండ ప్రాంతానికి చేరుకుని గాలింపు చేపట్టారు. అక్కడ విగతజీవిగా పడి ఉన్న గోవిందప్పను గుర్తించి బోరున విలపించారు. ఎండ ప్రభావం కారణంగా వడదెబ్బ సోకి మృతి చెందినట్లుగా నిర్ధారించారు.

అర్థం కాని బాలయ్య ప్రసంగం

గార్లదిన్నె: బాలయ్య తడబాటు ప్రసంగం అర్థం కాక అనంతపురం జిల్లా గార్లదిన్నె మండల వాసులు తికమక పడ్డారు. స్వర్ణాంధ్ర సాకార యాత్ర పేరుతో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ చేపట్టిన బస్సు యాత్రఆదివారం ఉదయం గార్లదిన్నె మండలం కల్లూరు ఆర్ఎస్కు చేరుకుంది. ఈ క్రమంలో అక్కడ నడిరోడ్డుపై బహిరంగ సభ నిర్వహించారు. స్థానికులు ఎంతో గౌరవించుకునే గ్రామాల పేరును మాత్రం సక్రమంగా పలకలేక పోయారు. శింగనమలను శింగరా.. అని గార్లదిన్నెను గార్లగిన్నె, నార్పలను నాపాల అని ప్రసంగించడంతో అక్కడున్న టీడీపీ నేతలు విస్తుపోయారు. ఆయన ఏం మాట్లాడుతున్నారో అర్థం కాక చివరకు ప్రసంగం మధ్యలోనే వెనుదిరిగి వెళ్లిపోయారు.

వైఎస్సార్సీపీతోనే ప్రజా సంక్షేమం



కొత్తకోటలో రోడ్షో నిర్వహిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్రెడ్డి ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ



రోడ్షోకు హాజరైన భారీ జనం

- రోడ్డుషోలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ

పుట్టపర్తి: సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలంటే వైఎస్సార్సీపీకి మరోసారి అధికారం ఇవ్వాలని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్రెడ్డి, హిందూపురం ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం వారు బుక్కపట్నం మండలం కొత్తకోట, యర్లంపల్లి, బిట్రగుంటపల్లిలో రోడ్ షో నిర్వహించారు. పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. సర్పంచ్ నాగమణి, సీనియర్ నాయకులు కేశప్ప, కిష్టయ్య, రెడ్డెప్పరెడ్డి, యర్లంపల్లి మధు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కొత్తకోట సర్కిల్ వద్ద వాహనంపై నుంచి వారు మాట్లాడారు. గడిచిన 58 నెలల్లో ప్రతి కుటుంబం సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిందన్నారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తమను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పుట్టపర్తి నియోజకవర్గంలో రెండు ప్రధాన జాతీయ రహదారుల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. నియోజకవర్గంలోని 193 చెరువులు నింపే పనులు కూడా ప్రారంభమయ్యాన్నారు. విజయవాడలో సీఎం జగన్మోహన్రెడ్డిపై శనివారం రాత్రి హత్యాయత్నం చేయడం పిరికిపంద చర్య అన్నారు. సీఎం జగన్కు ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి టీడీపీ అధినేత చంద్రబాబు అండ్ కోకు నిద్ర పట్టడం లేదని, అందుకే ఇలాంటి దుర్మార్గానికి ఒడిగట్టారని విమర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్రెడ్డి, వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ సుధాకర్రెడ్డి, సీనియర్ నాయకుడు దుద్దుకుంట శ్రీనివాసరెడ్డి, రిటైర్డ్ డీఈ రాచంరెడ్డి భాస్కర్ రెడ్డి, జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ గోవర్ధన్రెడ్డి, సిద్దరాంపురం స్నేహిన్రెడ్డి, కొత్తకోట ఎంపీటీసీ సభ్యుడు హర్షవర్ధన్రెడ్డి, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన తప్పనిసరి

- జిల్లా అగ్నిమాపకశాఖ అధికారి హేమంత్రెడ్డి



అమరులకు నివాళులర్పిస్తున్న అగ్నిమాపక శాఖ అధికారులు

పుట్టపర్తి టౌన్: అగ్ని ప్రమాదాల నివారణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఫైర్ అధికారి హేమంత్రెడ్డి అన్నారు. స్థానిక ఫైర్ స్టేషన్లో ఆదివారం అగ్నిమాపక వారోత్సవాలను ఆయన ప్రారంభించి, విధి నిర్వహణలో అమరులైన ఉద్యోగులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా హేమంత్రెడ్డి మాట్లాడుతూ... 1944, ఏప్రిల్ 14న ముంబయిలో చోటు చేసుకున్న అగ్నిప్రమాదంలో (బాంబే డక్ ఫైర్) మొత్తం 700 మంది మృత్యువాత పడ్డారని, ఇందులో 66 మంది అగ్నిమాపక సిబ్బంది ఉన్నారని గుర్తు చేశారు. వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ ఏటా అగ్నిమాపక వారోత్సవాలను జరుపుకుంటున్నట్లుగా తెలిపారు. ఈ నేపథ్యంలో అగ్ని ప్రమాదాల నివారణపై వారం రోజుల పాటు ప్రజలను విస్తృత చైతన్య పరిచే కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగా సోమవారం ఉదయం జన సంచార ప్రదేశాలు, విద్యాసంస్థలు, గ్యాస్ గోదాములు, పెట్రోల్బంక్ల వద్ద అగ్ని ప్రమాదాలపై నివారణపై అవగాహ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. చివరి రోజు 20వ తేదీన ఫైర్ స్టేషన్లో ముగింపు సభ ఉంటుందన్నారు. కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ సాదిక్తో పాటు ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

17న రాతిదూలం లాగుడు పోటీలు

పుట్లూరు: ఈ నెల 17న శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా పుట్లూరు మండలం రంగునాయునిపల్లి సీతారామాంజనేయస్వామి ఆలయం వద్ద రాతిదూలం లాగుడు పోటీలను నిర్వహించనున్నారు. ఈ మ ఏరకు గ్రామ పెద్దలు తెలిపారు. పోటీల్లో గెలుపొందిన వృషభాల యజమానులను నగదు పురస్కారాలతో సత్కరించనున్నారు. అలాగే యువతకు షాట్పుట్, రన్నింగ్ రేస్, లాంగ్జంప్ పోటీలు ఉంటాయని పేర్కొన్నారు.

ఎన్నికల నిర్వహణకు కీలక కమిటీలు

ప్రలోభాలు నివారించడమే లక్ష్యంగా కార్యాచరణ
- ఈ కమిటీల పరిధిలో ప్రత్యేక బృందాలు
- ఫిర్యాదుల స్వీకరణకు కంట్రోల్ రూమ్
- 24 గంటలు పనిచేసేలా 1950 టోల్ ఫ్రీ నంబర్
- సమర్థవంతంగా పనిచేస్తున్న ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ
- ప్రతి ప్రక్రియను నిశితంగా పరిశీలిస్తున్న కలెక్టర్ అరుణ్బాబు

పుట్టపర్తి టౌన్: సార్వత్రిక ఎన్నికలను పాదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపట్టింది. ఎన్నికలకు సంబంధించి ప్రతి ప్రక్రియను సూక్ష్మస్థాయిలో పరిశీలన చేస్తున్నారు. చిన్నపాటి పొరపాటుకు ఆస్కారం లేకుండా పటిష్ఠ విధానాలను అమలు చేస్తున్నారు. అందులో భాగంగా ఎన్నికల నిర్వహణకు ప్రధానంగా 8 కీలక కమిటీలు ఏర్పాటు చేశారు. వీటికి ప్రత్యేకంగా సీనియర్ అధికారులను నోడల్ అధికారులుగా నియమించారు. ఇక కమిటీల పరిధిలో ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయి. ఇదే క్రమంలో సెక్టార్ అధికారులు, పోలీసు సెక్టార్ అధికారులు పని చేస్తారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఎన్నికల వ్యయం, ఎన్నికల ప్రక్రియలో భాగమైన కార్యకలాపాలపై ఈ బృందాలు ప్రత్యేక నిఘా ఉంచుతాయి. ఎప్పటికప్పుడు నివేదికను జిల్లా ఎన్నికల అధికారికి పంపుతాయి. ఇక ఫిర్యాదుల స్వీకరణకు 24 గంటలను పనిచేసేలా 1950 నంబర్పై పనిచేసేకంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. కమిటీలు నిర్వహిస్తున్న ప్రతి ప్రక్రియను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అరుణ్బాబు నిశితంగా పరిశీలిస్తున్నారు. ఇదే క్రమంలో అంశాల వారీగా అధికారులతో నిరంతరం సమీక్షిస్తున్నారు. క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ అధికారులకు, సిబ్బందికి తగిన సూచనలు, ఆదేశాలు జారీ చేస్తున్నారు.

సమర్థవంతంగా ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ

ఎన్నికల్లో నగదు, మద్యం అక్రమ రవాణా అడ్డుకట్టపై జిల్లా ఎన్నికల యంత్రాంగం ప్రత్యేక నిఘా వ్యవస్థలను ఏర్పాటు చేసింది. ఈ ప్రక్రియను ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వైలేన్ బృందాలు సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నాయి. ఎలాంటి రసీదు లేకుండా తరలిస్తున్న నగదును ఈ బృందాలు సీజ్ చేస్తున్నాయి. అలాగే ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా అక్రమ మద్యం సీజ్ చేశాయి.

నియమావళి ఉల్లంఘనపై చర్యలు

ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో జిల్లా యంత్రాంగం కఠినంగా వ్యవహరిస్తోంది. ఏ దశలోనూ ఉపేక్షించడం లేదు. నియమావళి ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటోంది. బాధ్యులను కలెక్టర్, ఎన్నికల అధికారి సస్పెండ్ చేస్తున్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘించిన పలువురు వంటీలర్లు, చౌక దుకాణపు డీలర్లు, ఎండీయూ నిర్వాహకులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు, ఇద్దరు శాశ్వత ఉద్యోగులు సస్పెన్షన్కు గురయ్యారు. నియమావళి అమలులో భాగంగా రాజకీయ పార్టీల బ్యానర్లు, పోస్టర్లు తొలగించారు.

కమిటీలు ఇవే

- ఎంసీసీ (మోడల్ కోడ్ఆఫ్ కాండక్ట్) బృందాలు
- ఫ్లయింగ్ స్క్వాడ్ల బృందాలు
- ఎస్ఎస్టీ (స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు)
- వీఎస్టీ (వీడియో సర్వైలెన్స్ బృందాలు)
- వీవీటీ (వీడియో వ్యూయింగ్ బృందాలు)
- ఎంసీఎంసీ (మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ)
- అసిస్టెంట్ ఎక్స్పెండేచర్ పరిశీలక బృందాలు
- అకౌంటింగ్ బృందాలు
- కంట్రోల్ రూమ్ : 1950

భారీ అగ్ని ప్రమాదం

- రూ.2 కోట్ల విలువైన గృహోపకరణాలు దగ్ధం




మంటలు ఆర్పుతున్న దృశ్యం

అనంతపురం: నగరంలో విద్యుత్ గృహోపకరణాలు నిల్వ చేసిన గోదాములో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. దాదాపు రూ.2 కోట్ల విలువైన సామగ్రి దగ్ధమైంది. వివరాలు... అనంతపురంలోని గుత్తి రోడ్డులో ఉన్న హనుమ గోదాములో రిఫ్రిజిరేటర్లు, ఎయిర్ కూలర్లు, ఏసీలు నిల్వ ఉంచారు. ఇక్కడ నుంచి నగరంలోని పలు దుకాణాలకు వీటిని సరఫరా చేస్తుంటారు. ఆదివారం మధ్యాహ్నం గోదాములో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. గమనించిన స్థానికుల నుంచి సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలు ఆర్పేందుకు తీవ్రంగా శ్రమించింది. రెండు ఫైర్ ఇంజన్లతో మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. అయినా నీరు సరిపోకపోవడంతో నగర పాలక సంస్థ అధికారుల సహకారంతో అదనపు నీళ్ల ట్యాంకులను తెప్పించి మంటలు అదుపు చేశారు. జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాసరెడ్డి దగ్గరుండి మొత్తం ప్రక్రియను పర్యవేక్షించారు. రూ. 2 కోట్ల విలువైన ఎలక్ట్రికల్ పరికరాలు దగ్ధమైనట్లు గోదాము నిర్వాహకులు వాపోయారు. ఈ మేరకు అగ్నిమాపక సిబ్బందికి, పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్టాక్ రిజిస్టర్ చూసిన తార్వత పూర్తి నష్టంపై అంచనాకు రానున్నట్లు అగ్నిమాపక శాఖ అధికారులు స్పష్టం చేశారు. కాగా, గోదాము నిర్వహణకు ఎలాంటి అనుమతులు లేవని తెలిసింది. నిబంధనల మేరకు అగ్నిమాపక శాఖ నుంచి అనుమతులు కూడా తీసుకోలేదని తేలింది.

ఘనంగా సిడిమాను ఉత్సవం



కొండపై వెలసిన రససిద్ధేశ్వరస్వామి ఆలయం



సిడిమానుకు బాలుడిని కట్టి తిప్పుతున్న దృశ్యం

రాయదుర్గంటౌన్: పట్టణ సమీపంలోని రససిద్దుల కొండపై వెలసిన రససిద్ధేశ్వరస్వామి సిడిమాను ఉత్సవం ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని వివిధ గ్రామాల ప్రజలతో పాటు పొరుగున ఉన్న కర్ణాటక నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఉత్సవం జనసంద్రమైంది. సాయంత్రం 6.00 గంటలకు సిడిమానుకు బాలుడిని కట్టి తిప్పారు. అంతకుముందు ఉత్సవ విగ్రహానికి గంగపూజ నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు.